

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 14, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

2 లో..



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - వైద్యాధికారులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖాధికారులతో మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఏడాది జరిగిన మాతృ మరణాల పై సమీక్ష నిర్వహించి కేసు షీట్స్ పరిశీలించారు. పర్ణశాల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట ఆరోగ్యకేంద్రాలలో జరిగిన మరణాలకు కారణాలను సంబంధింత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భం నిర్ధారణ జరిగిన నాటి నుండి ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్యం పై నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. హై రిస్క్ ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. హై రిస్క్ ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదం నుండి రక్షించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. సకాలంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ప్రసవానికి ఆసుపత్రికి వచ్చిన సమయాల్లో తక్షణమే వైద్య సేవలు అందించాలని చెప్పారు. సీరియస్ అయిన తదుపరి ఇతర ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారని దాని వల్ల ప్రమాదం పొంచిఉన్నట్లు చెప్పారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతృ మరణాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైభవంగా భద్రగిరిలో ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం



3 లో..

## మంత్రి సీతక్కను కలిసిన వేముల భారతి



4 లో..

## 19 వ వార్డులో లోపించిన పారిశుధ్యం



2 లో..

# బదిలీ వర్కర్ డెసిగ్నేషన్‌ను రద్దు చేయిస్తాం

- మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలుకు కృషి
- ఎబికెఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మాధవనాయక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్ గెలుపొందిన వెంటనే బదిలీ వర్కర్ డెసిగ్నేషన్‌ని రద్దు చేయించి జనరల్ మజ్దూర్‌గా నియమకాలు చేపిస్తామని ఎబికెఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ సభ్యులు పి.మాధవనాయక్ పేర్కొన్నారు.

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ముందస్తు చర్యల్లో భాగంగా ఇంటింటికెళ్లి ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు పాటించు విధంగా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మొదటి రెండు దశల్లో వైద్య పరీక్షలు అత్యంత ప్రధానమని క్రమం తప్పక పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఆరోగ్య సమస్యలున్న మహిళల పట్ల నిరంతర పర్యవేక్షణ చేయాలని, అపుడు మాత్రమే ప్రాణాపాయం నుండి రక్షించుకోగలమని చెప్పారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న మహిళలకు క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించాలని, వారి ఆరోగ్య పరిరక్షణపై మరింత ఫోకస్ పెట్టాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేర్చేందుకు గ్రామాల్లోని ఆటోలను ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని, అపుడు మాత్రమే సకాంలో ఆసుపత్రికి చేర్చగలమని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రైవేట్ అంబులెన్సులు వినియోగించుకోవాలని చెప్పారు. పాల్వంచ, భద్రాచలం ఏరియా ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆసుపత్రుల సమన్వయ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఉప వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ సుకృత, భద్రాచలం ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ సరళ, డాక్టర్ సింధు, తదితరులు పాల్గొన్నారు.

## 19 వ వార్డులో లోపించిన పారిశుధ్యం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఉత్తమ మున్సిపాలిటీగా ఎన్నికై ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న ఇల్లందు మున్సిపాలిటీలోని 19వ వార్డులో పారిశుద్ధ్యం లోపించింది. రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో నివసించే మధ్య దిగువ తరగతి కుటుంబాలు చిన్న పిల్లాపాపాలతో నివసిస్తున్నారు. ఈ సీజన్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు ప్రబలే అవకాశలున్నాయి. దోమలు వ్యాప్తితో పాటు, అపరిశుభ్ర వాతావరణంలో రోగాల బారినపడకుండా రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో నిల్వ ఉన్న నీటిని చెత్తచేదారాన్ని తొలగించి ప్రజలు రోగాలబారిన పడకుండా చూడాలని కౌన్సిలర్ పత్తి స్వప్నను, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావ్‌ను 19వార్డు రైల్వే ప్రజలు కోరుతున్నారు.

## బదిలీ వర్కర్ డెసిగ్నేషన్‌ను రద్దు చేయిస్తాం




బుధవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ –బిఎంఎస్ ఆధ్వర్యంలో పీవీకే–5 కొత్తగూడెం ఏరియాలో మొగిలిపాక రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ కోల్ ఇండియాలో బదిలీ వర్కర్ డెసిగ్నేషన్ రద్దు చేసి రెండు దశాబ్దాలుగ గడుస్తున్న సింగరేణిలో దాన్ని కొనసాగించటం శోచనీయమన్నారు. బిఎంఎస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే సింగరేణిలో అన్ని డిసిగ్నేషన్లు అనగా జూనియర్ అసిస్టెంట్ నుండి పిఏ వరకు, అన్ని డిప్లమా, ఉద్యోగస్తులకు, హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది మెడికల్, పారామెడికల్ వర్క్ షాప్‌లో పనిచేస్తున్నటువంటి ట్రేడ్ మేన్స్‌లకు ప్రమోషన్స్ విషయంలో ఇతర పబ్లిక్ సెక్టర్స్‌లో మెరుగైన క్యాడర్స్ స్కీంను సమీక్షించి అమలు చేయుటకు కృషి చేస్తామనిన్నారు. అదేవిధంగా కొన్ని ట్రేడ్స్ మెన్ డెసిగ్నేషన్స్‌లలో గౌరవప్రదంగా మార్పు చేయాల్సిన అవసరం ఉందని, వాటిని ఇతర పబ్లిక్ సెక్టర్స్‌లో ఏ విధంగా అయితే గౌరవప్రదమైనటువంటి డిజిగ్నేషన్స్‌తో పిలుస్తున్నారు అలా సింగరేణిలో మార్పు చేయిస్తామని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయినా కార్మికుల కోసం సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న బిఎంఎస్‌ను ఒక్కసారి గుర్తింపు సంఘంగా అవకాశం ఇచ్చి ఆదరించి కాగడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్‌కుమార్, బిఎంఎస్ జేష్ట నాయకులు లట్టి జగన్మోహన్, టీ.నరేంద్రబాబు, జివి.కృష్ణారెడ్డి కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు, గంధం సతీష్, పీవీకే ఫిట్ సెక్రటరీ, యూనియన్ నాయకులు, నాగేశ్వరరావు పివికె,–5 ఉదయ్‌కుమార్, కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ, బి.భీమా, వివిఎన్.మూర్తి, రాజమౌళి, అల్లి ప్రకాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## వామ్మో... ఈ చెత్తను తొలగించేదెవరూ...





**– మున్సిపాలిటీలో సింగరేణి పారిశుద్య సిబ్బందా...**

**– ప్రభుత్వ కార్యాలయాల వద్ద పేరుకుపోతున్న చెత్త చెదారం**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద విపరీతంగా చెత్తచెదారం పేరుకుపోయి కార్యాలయాలకు వచ్చే ప్రజలకు దుర్వాసనలు వెదజల్లుతుంది. పట్టణపరిధిలోని 15వ వార్డులో గల ఒకవైపు న్యాయస్థానాలు, మరోవైపు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంకొకవైపు జిల్లా మోటర్ వెహికిల్ అధికారి కార్యాలయాలు ఉన్న ప్రాంతంలోనే ఈ చెత్తచెదారం పేరుకుపోయి ఆయా కార్యాలయాలకు వచ్చే ప్రజలు దుర్వాసనలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా న్యాయమూర్తులు నివాసముండే క్వాటర్స్‌కు, జిల్లా రిజిష్టార్ కార్యాలయం మధ్య గల రహదారిలో యేదేచ్చగా ఈ చెత్తచెదారాన్ని పోస్తున్నప్పటికి ఇటు మున్సిపాలిటీ కానీ... అటు సింగరేణి పారిశుద్య కార్మికులు కానీ... పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక ఆ ఏరియాలో చెత్తచెదారం తొలగించే విషయంలో ఆ ప్రాంతం తమది కాదంటే తమది కాదంటూ ఒకరిపై ఒకరు వ్యాఖ్యనించుకోవడం వలన జిల్లా రిజిష్టార్ కార్యాలయం వద్దకు వచ్చే ప్రజలు దుర్వాసనలతో నానా ఇక్కట్లకు గురవుతున్నాయి. అంతేకాకుండా జిల్లా రిజిష్టార్ కార్యాలయానికి అనుబంధంగా గత కొన్నేళ్ళుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు కూడా ఆ ప్రాంతంలోనే నెలకొన్నాయి. రిజిష్టార్ కార్యాలయానికి వెళ్ళేముందు తమ ఆస్తిపస్థులకు సంబంధించి డాక్యుమెంట్లు తయారు చేయించుకునేందుకు పలువురు ఆ కార్యాలయాలకు వెళుతుంటారు. ఆ రహదారిలో తిరిగే ప్రతిఒక్కరు ముక్కు మూసుకొని వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. వాహనాలపై వెళ్ళేవారికి కూడా ముక్కుపుడలు అదిరిపోయే విధంగా దుర్వాసనలు వెదజల్లుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ఏరియాలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు మున్సిపల్ పారిశుద్య సిబ్బంది శుభ్రం చేస్తుందా... లేదా రాంనగర్ గ్రామపంచాయితీ పారిశుద్య సిబ్బంది శుభ్రం చేస్తుందా... అన్న వివాదం తొలిగిపోతుందో లేదో వేచి చూడాల్సిందే... ఈ వివాదం వలన ఆ ప్రాంతమంతా.. చెత్త, ఖాళీ మందుసీసాలు, చిన్నపిల్లలకు వాడే డైపర్స్ ఇతర చెత్తతో నిండిపోయి ఉండాల్సిందేనా... అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## 16వ వార్డులో కుక్కల స్వైర విహారం

**– కుక్కకాటుకు గురవుతున్న చిన్నారులు**

**– పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డులో కుక్కలు స్వైర విహారం చేస్తూ వాహనదారులను, బాటసారులను, చిన్నారులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కల స్వైర విహారంపై 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, ఆమె భర్త శ్రీనివాస్‌లు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఒక్కరోజు కాదు రెండు రోజులు కాదు నిరంతరం వీధి కుక్కలు గల్లిల్లో సైతం స్వైర విహారం చేస్తూ చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఒక చిన్నారిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వీధి కుక్కలను అరికట్టే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ఇల్లందు పరిరక్షణ కోసం ఎఐటియుసి ని గెలిపించండి



– ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు సింగరేణి పరిరక్షనకోసం ఎఐటియుసిని గెలిపించాలని అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోరిమి రాజకుమార్ డిప్యూటీ ప్రధానకార్యదర్శి సారయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇల్లందు ఏరియా వర్క్ షాప్, జీఎం కార్యాలయంలో ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ గేటుమీటింగులో ముఖ్య అతిధిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఈ నెల 27తేదీన జరగు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలుపించు కోవాలన్నారు. సింగరేణిలో గతం లో గెలిచిన టిబిజికేఎస్ సర్కార్ సంఘం గా గెలిచి కార్మిక హక్కులను యజామాన్య వద్ద తాకట్టు పెట్టి సింగరేణి సంస్థను ఆర్థికంగా దివాలా తీయడం జరిగిందన్నారు. టీబిజికేస్ సంఘం రానున్న రోజుల్లో కాలగర్భలో కలవడం ఖాయమన్నారు. వారసత్వ ఉద్యోగాలు జాతీయ సంఘాలు పోగొట్టినాయని గ్లోబల్ ప్రచారం చేయడం అర్ధరహితమని వారు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదిసంవత్సరాల కాలంగా ఒక్క నూతన బొగ్గుగనులను తీసుకురాకపోగా కార్మికుల సంఖ్యను 70వేలనుండి నుండి 37 వేలకు కుదించారని, కారుణ్య నియామక పేరుతో కార్మికుల వద్ద నుండిలక్షల నుండి వేల కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శించారు. ఐన్టీయుసి సంఘం పది సంవత్సరాలు గాఢనిద్ర పోయి ఇప్పుడు లేచి ఈ ఎన్నికలలో మేము ఒంటరిగా పోటీ చేస్తాం అని ఉత్తర ప్రగల్భాలు పలుకుతూ పోటీకి వస్తు న్నారని, వీరు గతంలో గెలిచి కార్మిక హక్కులను తాకట్టు పెట్టిన నాయకులకు సింగరేణిలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సర్కారు సంఘాలు గెలవడం వలన కార్మికులకు కార్మిక హక్కులను కాపాడే సంఘం ఎఐటియుసి అని, ఇల్లందు ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, జేకే ఓసి ప్రైవేటీకరణ జరుగనుందని,బొగ్గు తీసే పనులను ప్రైవేటుకు అప్పజెప్పితె ఉరుకునే ప్రసెక్తే లేదని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, 2003 అగ్రమెంట్ ప్రకారం బొగ్గు తీసే పనులు సింగరేణినే చేసాలా పోరాడుతాం అని వారు హమి ఇచ్చారు. చదువుకున్న జనరల్ మజ్దూర్ లను క్లర్క్‌గా యాక్టింగ్ చేస్తున్న వారికి అండగా భవిష్యత్తులో వారికి



ప్రమోషన్ లు ఇప్పించుటకు కృషి చేస్తామని వారు హమీ ఇచ్చారు. ఇల్లందు కార్మికులకు అండగా ఎఐటియుసి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని, ఇల్లందు పరిరక్షణ కోసం, కార్మికుల మనుగడ కొసం, హక్కులు కాపాడుకునేందుకు ఎఐటియుసి నక్షత్రం గుర్తుకు వేటు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ పిట్ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, క్లర్క్స్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులొత్ కృష్ణ, పిట్ కార్యదర్శులు లచ్చిరామ్, మంచాల వేంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు ఆజ్మీరా కిషోర్, బానోత్ బాలాజీ, వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య,ప్రవీణ్, షబ్బీర్, మైఖేల్, షెక్ వలి,వేణు, మంగ, భార్గవి,తేజావతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి

-బీజేపీ నాయకులు



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – భారతీయ జనతా పార్టీ చుంచుపల్లి మండల శాఖ , మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఝూరకండ్ కాంగ్రెస్ ఎంపీ సూరజ్ సాహు కు వ్యతిరేకంగా బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐటీ అధికారులు సోదాలో కాంగ్రెస్ ఎంపీ సూరజ్ సాహు ఇంట్లో దాడుల్లో రూ 355 కోట్ల పైచిలుకు అక్రమ నగదు పట్టుబడినట్లు తెలిపారు. దీనిపై ఏ కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం లేదని, కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలు అవినీతి అని, దీన్ని బట్టబయలు చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ ద్రోహులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ నరేంద్ర బాబు, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి రవీందర్, మండల ఉపాధ్యక్షులు కేశవ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కుమార్, బిజెపి నాయకులు పెరుమళ్ళ కుమారస్వామి, దొడ్డ అన్వేష్, సాయి కిరణ్, పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి

–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యా హక్కు చట్టం 2009ని పటిష్టంగా అమలు చెయ్యాలని, విద్యా హక్కు చట్టం నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచితంగా విద్యను అందించాలనే ఉద్దేశంతో చట్టం చేసిన విద్యా హక్కు చట్టంను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచితంగా విద్యను అందించాలనే నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ పాఠశాలలో నోటీస్ బోర్డ్ లు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్న విద్యార్థుల పేరు, అడ్మిషన్ నెంబరును, కులం, చిరునామా ప్రకటించాలని అదేవిధంగా ప్రభుత్వం విధించిన సమయ పాలనను విద్యాసంస్థలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలనీ లేనియెడల పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ల పూడి ప్రవీణ్ కుమార్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా భద్రగిరిలో ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం



భద్రాచలం, సూర్య (మేజరన్యూస్)– దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఏకాదశి వేడుక భద్రగిరిలో జరిగే ప్రధాన పండుగలలో ఒకటి. ఈ పండుగలను పురస్కరించుకుని శ్రీరామచంద్రమూర్తితో సీత, లక్ష్మణుడు భక్తులకు వివిధ రకాల అలంకారాలలో దర్శనమిస్తారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో సీతారామ కళ్యాణం శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రధాన పండుగలుగా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు జనవరి 2 వరకు కొనసాగనున్నాయి. అంతేకాకుండా జనవరి 3 నుంచి 5 వరకు విలాసోత్సవం, జనవరి 8న ఈ అధ్యయనోత్సవాల్లో భాగంగా విశ్వరూప సేవ, పగల్‌పట్టు, రాపట్టు సేవలు ఈ ఉత్సవాల్లో అంతర్భాగంగా నిర్వహించనున్నారు.

**–మత్స్యావతారం విశిష్టత ..**

శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో మొదటి మత్స్యావతారం. దీనికి రెండు పురాణ గాధలు ఉన్నాయి. జ్ఞాననిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించారు. రెండోది నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తరు ములను సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను జలప్రళయం నుంచి మత్స్యావతారంలో ఉన్న స్వామివారు రక్షిస్తారు. ఈ అవతారాన్ని పూజిస్తే కేతు గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

# కొత్తగూడెం నగరానికి చేరిన అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షింతలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతలు బుధవారం కొత్తగూడెం నగరానికి చేరుకున్నాయి. 500 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత సుప్రీంకోర్టు తీర్పు మేరకు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం జరుగుతున్న విషయం మనకు తెలిసినదే. అయోధ్య రామాలయం జనవరి 22 న ప్రారంభ అవుతున్న సందర్భంగా దేశం లోని ప్రతీ ఇంటికీ అయోధ్య శ్రీ రామ చంద్రుని సేవిత అక్షింతలు అందించాలని అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్ణయం తీసుకుని ఆ బాధ్యత ను హిందూ, ధార్మిక సంస్థలకు అప్పజెప్పడం జరిగింది. అందులో భాగంగా అయోధ్య శ్రీ రామ చంద్రుని సేవిత అక్షింతలు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నగరానికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేర్చడం జరిగింది, ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ , ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు , ఖమ్మం విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పిల్లి రాజేశ్వరరావు, కొత్తగూడెం నగర కార్యవాహ మధన్ మోహన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయ ప్రముఖ్ భాస్కర్ రెడ్డి, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్, కూరా శ్రీధర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# నా గెలుపు కై క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతి ఒకరికి ధన్యవాదాలు





**- నియోజకవర్గ ప్రజల కు రుణపడి ఉంటాను**

**- భద్రాద్రి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాను....**

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం స్థానిక శాంతినగర్ కాలనీలో రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో సిపిఐ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు,నాయకులతో కలసి బిఆర్ఎస్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజల పక్షాన ఉండి భద్రాది అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. భద్రాచలం ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడుతానని ప్రజల సమస్యలే ఏజెండాగా ముందుకు తీసుకపోతానని అన్నారు. ప్రధానంగా సాగు, త్రాగునీరు. భద్రాచలం పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజలు తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడతానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్నో ఏళ్లుగా ఎర్రజెండా కింద ఉండి తన మీద నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీలో చేరి విజయాన్ని అందించిన సిపిఐ మాజీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిద్దామని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రావలసిన నిధులపై ప్రభుత్వాలకి అవకాశం దొరికినప్పుడల్లా విన్నవించుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి హామీల అమల కొరకు పోరాటం చేయాలన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోబిఆర్ఎస్ భద్రాచలం పట్టణ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నెం సత్యాలు. బిఆర్ఎస్ నాయకులు నోముల రామిరెడ్డి. బత్తుల నరసింహులు. హిమాం ఖాసిం. దొడ్డిపట్ల శివప్రసాద్. విశ్వనాథ్ .బద్ది బాబి. కొంగూరి రాము. నానిపల్లి శ్రీను. అందుర్తి సతీష్. మారెడ్డి గణేష్ .కొలిపాక శివ. మురాళ్ళ డానియల్ ప్రదీప్. నాగరాజు. ఖాదర్. రామకృష్ణ. వింజం నాగసాయి, నాని పల్లి ప్రమోద్. జక్కం గోపి, అర్జున్, రాము, చిన్న అర్జున్, నాగమ్మ, సీత, సుశీలమ్మ. గుంజ చెన్నకేశవ. గుంజ బాబు. గుంజా గురవయ్య. ఆలా సైదయ్య. తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**- ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యను పరిష్కరించాలి**

**- ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం**



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్త గనులు ఏర్పాటు చేయాలని బకాయిలు రాబట్టాలని సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈ పీ ఆపరేటర్లు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లునీ ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. భారీ మెజార్టీతో పినపాక శాసనసభ్యులుగా 3వసారి ఎన్నికైన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సింగరేణి గుర్తింపు ఎన్నికల ప్రచారం నిమిత్తం ఓసి 2కి విచ్చేసినటువంటి ఐఎన్ టియుసి నాయకులు సి.త్యాగరాజు బృందానికి ఆపరేటర్ల సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ పి ఆపరేటర్స్ నాయకులు నాసర్‌పాషా మాట్లాడుతూ 1,13,000 మంది కార్మికులతో భూగర్భ ఉపరితల గనులతో కళకళలాడి తెలంగాణకే వెన్నెముక ఆయన సింగరేణిలో ప్రస్తుతం 38, వేల మంది కార్మికులకు పరిమితం అయిందని కొత్తగా ఇంకా కొన్ని కొత్తగనులు ఏర్పాటు చేస్తే ఇంకా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు, అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓసి గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్లకు సంబంధించి ఆపరేటర్లు అనారోగ్యానికి గురైతే సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు అధ్యయనం చేసి పరిష్కరించేందుకు ఒక కమిటీ వేసి పరిష్కరిస్తామని రెండు సంవత్సరాల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వంలో కార్మిక సంఘాలతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం అమలు కాలేద న్నారు. దీంతో అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ ఇబ్బంది పడుతున్న పరిస్థితి తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ద్వారా అయినా తమ సమస్య పరిష్కరించాలని కోరుతున్నామన్నారు, అదేవిధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సింగరేణిలో కొత్తగనులు ప్రారంభించాలని, మణుగూరు మనుగడకు చర్యలు తీసుకోవాలని ,సింగరేణి బొగ్గు గని కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు గురించి తెలంగాణ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాల న్నారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కారుణ్య నియామకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలని, మెడికల్ లో అవినీతి నిర్మూలించాలి, ప్లే డే పీహెచ్ డీలపై ఆంక్షలు ఎత్తివేయాలని, కోల్ ఇండియాలో లాగా పెర్క్‌పై ఆదాయప్పను యాజమాన్యమే భరించాలని, సమస్యల పరిష్కారానికి మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐఎన్ టియుసి నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, నామ వెంకటేశ్వరరావు, వెలకపల్లి జాన్ సహకరించగా ఆపరేటర్లు యస్.డి.నాసర్ పాషా, సిల్వేరు గట్టయ్య, వత్సవాయి కృష్ణంరాజు, సూరపాక రాములు, శనిగరపు కుమారస్వామి, జానకిప్రసాద్, భోగ రాజలింగు, అంజయ్య, ఎండి.అహ్మద్, యం.శ్రీనివాస్, యాకయ్య, సురేష్, ఎండీ.హుస్సేన్ ఖాన్, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.కె.జకీర్, కే.సుధాకర్, ఎం.నాగరాజు, అజీమియా, ఇసాక్, సతీష్, యం.నాగరాజు, దేవేందర్ యూనస్, గుమ్మడి రాజేష్, రవి శంకర్, పెరుమాళ్, దొరై రాజ్, ఏ.లక్ష్మీనారాయణ, ఈశ్వర్, చేరాలు, నిర్మల్, రాధాకృష్ణ, దరిసా రమేష్, ఖుద్బుద్దిన్, గొల్ల రవి, ఎస్.నాగరాజు, ఎస్.కె.మస్తాన్, వెంకటస్వామి, తిరుపతి, తాజుద్దీన్, ఎన్.రమేష్, ప్రతాపరెడ్డి, నరేష్, రజనీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఫ్యాన్ లు వితరణ



అశ్వాపురం, సూర్య (మేజరన్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బుధవారం 1992 – 93 10వ తరగతి పూర్వ విద్యార్థులు కొర్లకుంట శ్రీనివాసరావు, తాడబోయిన వెంకటేశ్వర్లు, రవికుమార్, గరికపాటి అంజన్ రావు, చిగురుపాటి తిరుమలరావు,హెవీ వాటర్ ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి లక్ష్మీప్రసాద్ 4 సీలింగ్ ఫ్యాన్‌లు, అదనపు ఖర్చుల నిమిత్తం తాడబోయిన వెంకటేశ్వర్లు యశోద దంపతులు రూ.1000/– పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేషాచార్యులు, ప్రశాంతి కుమారి, జ్యోతి, నాగభూషణం, శేఖర్, పద్మజ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన వేములు భారతి



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను అశ్వారావుపేట మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర దిశా నాయకురాలు వేముల భారతి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు వేముల ప్రతాప్ దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశాను. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఇటీవల పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో సీతక్క ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కీలకంగా వ్యవహరించనున్నారని తెలిపారు. సీతక్క నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సీతక్క పోరాటానికి సమర శంఖం మోగించనున్నారని భారతి వ్యక్తం చేశారు. మహిళ శిశు సంక్షేమ మంత్రిగా మహిళల అభ్యున్నతకై నిరంతరం పోరాడతారని వారి సంక్షేమం కోసం పనిచేయడంలో సీతక్క అందవేసిన చేయని ఇందిరమ్మ రాజ్యంలో సీతక్క అధ్యాయనం చిరస్థాయిగా నిలిచేలా పాలన ఉంటుందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యను సన్మానించిన మోజేష్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం బుధవారం తన ఇల్లందు క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోరం కనకయ్యను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బాణతి మోజేష్ శాలువ కప్పి సన్మానించారు. ఇల్లెందు నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. మోజెస్ వెంట దళిత విమోచన సమితి జిల్లా అడ్వైజర్ అయిలయ్య, తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు





**ఖమ్మం (సూర్య బ్యూరో)**

ఖమ్మం మామిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించి ఏ సిగ్నల్ దగ్గర ఏ విధంగా ఉండాలని హెల్మెట్ గురించి ,రోడ్డు భద్రత గురించి రోడ్డుపై మనం పాటించవలసిన నియమాలను పిల్లలకు వివరంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నీరజ , ఇంచార్జ్ గీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సికింద్రాబాద్ యశోదా హాస్పిటల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని పరామర్శించిన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## టిప్పర్ లారీ బీభత్సంతో డివైడర్ ధ్వంసం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుపల్లి మండలంలో లారీ బీభత్సం సృష్టించింది. పెనుబల్లి మండలం గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున టిప్పర్ లారీ అదుపుతప్పి డివైడర్ ని ఢీ కొట్టి డివైడర్ మీద ఉన్న రైలింగ్ ని ధ్వంసం చేసింది. సుమారు 60 అడుగుల మేర డివైడర్, రిలింగ్ లారీ తీసుకురావడంతో పూర్తిగా ధ్వంసం అయింది. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం సంభవించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి టిప్పర్లు అతివేగంగా సెంటర్లో ప్రయాణిస్తున్నాయని ప్రాణ నష్టం జరగకముందే టిప్పర్ల వేగాన్ని అదుపు చేయాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

ఏన్కూర్ మండల వ్యాప్తంగా గురువారం నాడు 9:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ ఉండదని మండల విద్యుత్ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నారుగూడెం గ్రామంలోని 132 కె.వి సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున ఏన్కూర్ మండల వినియోగదారులు గమనించి సహకరించగలరని విద్యుత్ అధికారి కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

**-మానవతా దృక్పథంతో మార్గం చూపాలి.**

**- గుత్తి కోయిల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**- ఎమ్మెల్యే మట్టరాగమయి సమీక్ష సమావేశం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రూల్స్ తో పాటు మానవతా దృక్పథంతో వలస గుత్తి కోయల సమస్యలు పరిష్కరించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి అధికారులను కోరారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ స్వతహాగా సేవా గుణం కలిగిన తనదైన శైలిలో తన మార్కును చూపిస్తూ పరిపాలన, ప్రజా సేవపై దృష్టి చారించి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. పెనుపల్లి మండలం కె డబ్ల్యూ చౌడారం అటవీ ప్రాంతంలో చతిస్గడ్ నుంచి వలస వచ్చిన గుత్తి కోయలు గూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పర్యటించారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో గుత్తి కోయిల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తమకు నీళ్లు, కరెంటు, బడి, వంటి కనీస మౌలిక సదుపాయాలు గత ప్రభుత్వం మర్చిపోయిందని మమ్ములను మనుషులుగా చూడటం మైగ్రేషన్ పీపుల్స్ అని ఇటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని అధికారులు చెబుతున్నారని గుత్తి కోయలు ఎమ్మెల్యే రాగమయి ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద మాట్లాడుతూ.. గుత్తి కోయల సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని అధికారులను ఆదేశించారు. మైగ్రేషన్ పీపుల్స్ అయితే రేషన్ కార్డ్స్ ఆధార్ కార్డు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. కొన్ని రకాల పనులు రూల్స్ కి అతీతంగా మానవ మానవీయ కోణంలో ఆలోచించి మానవతా దృక్పథంతో గుత్తి కోయిల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. చౌడారం గ్రామంలో నివసిస్తున్న గుత్తి కోయలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పక్కా ఇల్లు, నీరు, కరెంటు, అంగనవాడి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ప్రగమయి దయానంద్ గుత్తి కోయలకు హామీ ఇచ్చారు. గుత్తి కోయల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఎపిడిఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ ప్రతాప్, ఎఫ్ఆర్ఓ స్నేహలత, మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, సర్పంచ్ శంకర్, పిల్లి నవజీవన్, ఎస్కె కరీముల్లా, గూడూరు మాధవరెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, అలుగోసు చిన్న స్వామి, రామిశెట్టి మనోహర్ నాయుడు, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నారాయణవరపు శ్రీనివాస్, గోదా చెన్నారావు, మల్లెల రాజ, బోగి హనుమంతురావు, ఎస్.కె అబ్దుల్ కరీం, రాజబోయిన కోటేశ్వరావు, వెంకటేశ్వరావు, కలకోటి కోటేశ్వరరావు, భోగి వెంకటేశ్వరరావు,ఎడ్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

**-పది రోజులు కూడా కాలేదు అప్పుడే విమర్శలా, -ప్రతి హామీని నెరవేర్చుతాం**

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నేతలంతా మతి భ్రమించి మాట్లాడుతున్నారని పది రోజులు కూడా కాని ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పిన వారి తీరు మారడం లేదని పోటీలో గెలుపు ఓటములు సహజమని అవసరం ఐతే ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి గానీ విమర్శించడమే పని గా పెట్టుకొని ప్రభుత్వం పై పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వ సంస్థలను ప్రక్షాళన చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ పై నమ్మకం ఉంచే ప్రజలు అత్యధిక మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఈ ప్రజా ప్రభుత్వంలో వారికి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారని స్పష్టం చేశారు. అనంతరం పోట్ల నాగేశ్వర్ రావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాయ ల నాగేశ్వర్ రావులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ సంక్షేమాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా పని చేస్తున్న ప్రభుత్వంపై ప్రతి పక్ష నేతలు విషం చిమ్ముతున్నారని అన్నారు.ఇకనైనా తప్పుడు ప్రచారాలు మాని ప్రజలపై ప్రజా సంక్షేమానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

## రాళ్లవాగు ప్రాజెక్టును సందర్శించిన నీటి పారుదల శాఖ అధికారులు

**ఏన్కూరు.సూర్య మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని నాచారం అటవీ ప్రాంతాల్లో ఉన్న రాళ్లవాగు ప్రాజెక్టును జిల్లా నీటి పారుదల శాఖ ఈఈ కే ప్రభాకర్ రావు, డి ఈ కిషోర్, ఏఈలు నవీన్, రంజిత్ లు సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ప్రాజెక్టు పరిసరాలను, ఆయకట్టు పరిశీలించారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఈ ఈ ప్రభాకర్ రావు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న చెక్ డ్యామ్ ను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అటవీశాఖ అనుమతులు వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ



ఆరెం వరలక్ష్మితో ప్రాజెక్టు విషయంపై చర్చించారు.

# ఇటీవల మరణించిన నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఆర్థిక సహాయం





**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్**

పొట్ట బత్తిని కృష్ణ (26)16వడివిజన్ అగ్రహారం కాలనీ వాస్తవ్యులు అలాగే యలమద్ది ఈశ్వరమ్మ (50) గోళ్ళపాడు గ్రామం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ.6000 లు చొప్పున రూ.12000 అందించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారు ఖమ్మం నియోజకవర్గ కమిటీ , ఉద్యోగ విభాగం , విశ్రాంత ఉద్యోగ విభాగం వారు. ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండం జనార్ధన్, విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి మోర్రం మధు, యూత్ విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్, పారుపల్లి సత్యనారాయణ, పెంటి వెంకటేశ్వర్లు, చిదిరాల బిక్షం, రుద్ర వెంకటేశ్వర్లు, కమర్తపూ నాగేశ్వరరావు, ఎర్రగుంట గురు లింగం, రుద్ర మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామం మహాత్మ జ్యోతిరావుపూలే సంక్షేమ హాస్టల్ వద్ద జాతీయ రహదారిపై రెండు బైకులు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. పెనుబల్లి మండలం పాత కారయిగూడెం కి చెందిన గూగులోతు భీమ్లా రామలి దంపతులు మోపెడ్ పై హాస్టల్లోని వారి పిల్లల వద్దకు వెళుతుండగా హాస్టల్ ఎదురుగా జంగారెడ్డిగూడెం నుండి ఇరువురు వైపు వెళుతున్న బుల్లెట్ వాహనం మోపెడ్ని ఢీకొట్టడంతో బుల్లెట్ పై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి, మోపెడ్ ప్రయాణిస్తున్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను ఖమ్మం తరలించారు.

# యస్.బి.ఐ.టిలో విద్యార్థుల ప్రాంగణ నియామకం



**ఖమ్మం,సూర్య బ్యూరో**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన హైకీ కన్సల్టెన్సీ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రసిద్ధి చెందిన హైకీ కంపెనీలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. రెండు విడతలలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలో మొదటి విడతలో 39 మంది విద్యార్థులు ఎంపిక అవ్వగా, రెండో విడతలో 21 మంది విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి నియామకం అయ్యారని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ ఆర్థిక మాంద్యం వలన ఉద్యోగాలు దొరకడం కష్టతరమైన ప్రస్తుత పరిస్థితులలో కూడా తమ కళాశాల విద్యార్థులు నియామకాలు పొందడం గర్వించ దగ్గ విషయం అన్నారు. రానున్న రోజులలో మరిన్ని కంపెనీలను తమ కళాశాలకు తీసుకొచ్చె ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా మరిన్ని ప్రాంగణ నియామకాలు చేపడతామని తిలిపారు.ఈ కార్యక్రమంలో హైకీ సంస్థ హెచ్.ఆర్. పూజిత, ప్రతినిధులు వినయ్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ జిల్లా ఛైర్మన్‌గా సమద్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ ఖమ్మం జిల్లా ఛైర్మన్ గా ఎంఎ సమద్ నియమితు లయ్యారు. జాతీయ అధ్యక్షులు ఠాకూర్ ధ్యాన్ పాల్ సింగ్ ఈ మేరకు సమీద్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ధ్యాన్ పాల్ సింగ్‌కు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రాబోయే కార్పొరేషన్, గ్రామపంచాయతీ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని సమద్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర మానిటరింగ్లో భాగంగా... సింగరేణిలో

## -కస్తూరిబా గురుకులంలో మానిటరింగ్ తనిఖీలు..

## -జిల్లా స్థాయి సమీక్షలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 13) కామేపల్లి మండలం గోవీంద్రాల ఉన్నత పాఠశాలలో,సింగరేణి మండలంలోని బుధవారం మోడల్ స్కూల్ లో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో జరిగిన మానిటరింగ్ లో రాష్ట్ర మానిటరింగ్ టీం లీడర్ ప్రొఫెసర్ రవికాంత్,రమేష్ రావు,రాష్ట్ర రిసోర్స్ పర్సన్ పెసర ప్రభాకర్ రెడ్డి, మండల,రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలలలో అమలు పరుస్తున్న ఉన్నత,లక్ష్యం ప్రాథమిక పాఠశాలల లోపలఅమలు పరుస్తున్న తొలిమెట్టు అకడమిక్ కార్యక్రమాలను పరిశీలించి,అమలులో ఎదురవుతున్న అడ్డం కులను అధిగమించడానికి కావలసిన మద్దతు ఇవ్వడానికి గాను ప్రతీ నెలా అకడమిక్ మానిటరింగ్ జరుగుతుంది.ప్రతీ ఉపాధ్యాయుడు తాను బోధించే ప్రతీ తరగతి బోధనా అంశాలను తర్వాత సమయాన్నిలో సాధన చేయించాలి. తద్వారా అందరు పిల్లలు తరగతి వారి వివరాలు,మేము ఆశించిన అభ్యసన ఫలితాలు సాధిస్తారని విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, పాఠశాల అచ్చం హెచ్ నాగేశ్వర్ రావు,జిల్లా రిసోర్స్ గ్రూప్ జగదీష్



,ప్రొఫెసర్,రవికాంత్ ,రమేష్ రావు,డిఈఓ సోమశేఖర శర్మ,రవికుమార్, కోఆర్డినేటర్ పెసర ప్రభాకర్రెడ్డి ఆదిత్య కుమార్,సీతారామారవు జగదీశ్ప్రసాద్ సునంద,అనిల్ శ్రావణ్,రాజశేఖర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పీఆర్వోగా మండల నివాసి...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

కారేపల్లి మండలం కొత్తకమ లాపురం కు చెందిన దూదిపాళ్ల విజయ్ కుమార్ డిల్లీ లో సీఎం రేవంత్ రెడ్డి కి పీఆర్వో గా నియమితులైనారు.దీనికి సంబం ధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. సీని యర్ పాత్రికేయుడైనా దూదిపాళ్ల విజయ్ కుమార్ ప్రముఖ దినపత్రిక ఈనాడు ఢిల్లీ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఈనాడు దినపత్రికలో అంచలంచెలుగా ఎదిగిన విజయ్ కుమార్ ప్రతిభను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోగా నియమించింది.సీఎం రేవంత్ రెడ్డికి పీఆర్వో గా విజయ్ కుమార్ నియామకం పట్లా మండలంలో అభినందనలు వెలువెత్తాయి.

# ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత ఇస్తుందని సంపాదించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి అండగా ఉంటుందని కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళ లక్ష్మీబాయి గత ఐదు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు కొద్ది నెలల క్రితం ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త చిన్న నర్సయ్య కు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఐ రూ 3,36,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇన్సూరెన్స్ ఆర్థికంగా కాపాడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరక్కుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ట్రైడ్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకునే వారు తమకు తాము ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారు కూడా అకాల మృత్యువాత పడుతున్నారని వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పై అవగాహన పెంచుకొని తమ తమస్థాయిలో ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకోవాలని అది భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ మేనేజర్ అట్లా సురేష్, డివిజనల్ మేనేజర్ కుంచాల చిరంజీవి, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బి రాంబాబు,డెవలప్మెంట్ ఆఫీసర్ రాయల భిక్షమయ్య, సేల్స్ ఆఫీసర్ కె రాంబాబు పలువురు పాల్గొన్నారు.

# లోక్ సభ స్పీకర్ కు రాజీనామా లేఖ అందజేసిన ఎంపీ కొత్తా ప్రభాకర్ రెడ్డి

### శాలువాతో స్పీకర్ ను సత్కరించిన బీఆర్ఎస్ ఎంపీలు నామ నాగేశ్వరరావు తదితరులు







**న్యూఢిల్లీ / ఖమ్మం, డిసెంబర్ 13 :** తెలంగాణాలోని దుబ్బాక అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి బీఆర్ ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తా ప్రభాకర్ రెడ్డి బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో లోక్ సభ స్పీకర్ ఓబిర్లాను కలసి, రాజీ నామా లేఖను అందజేశారు.ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను స్పీకర్ కు వివరించారు. అనంతరం పార్టీ ఎంపీలు శాలువా, పుష్ప గుచ్ఛంతో స్పీకర్ ను మర్యాదపూర్వకంగా సత్కరించారు. స్పీకర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు బీబీ పాటిల్, మన్నెం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# నూతన మంత్రి పొంగులేటి కి శాలువాలతో ఘన సన్మానం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని ఆయన నివాసంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే అందించి అభినందనలు తెలియజేసిన ఖమ్మం రూరల్ మండల మండలం ఎదులాపురం పెద్దతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంపటి రవి వేమన శ్రీనివాసరావు రెడ్యానాయక్ కొక్కు రాజు కొంకా స్వరూప్ పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ తన వాగ్దానాలన్నిటిని నెరవేర్చాలి

ఖమ్మం : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా మహిళా విభాగం కన్వీనర్ పి అర్ . దేవి డిమాండ్ చేశారు . బుధవారం వేదిక జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు . కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతోనే వాగ్దానం మేరకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం అన్నారు . అదేవిధంగా బెల్టు షాపుల ఎత్తివేతపై ఉక్కు పాదాన్ని మోపుతూ తీసుకున్న నిర్ణయం కూడా సంతోషకర మైనదేనని అన్నారు . బెల్టు షాపులపై రెవెన్యూ పోలీస్ అధికారులతో కమిటీ వేయడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు . గుడి , బడి వంటి సున్నిత పవిత్ర ప్రదేశాలలో వైన్స్ రెస్టారెంట్ బార్ షాపులను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు . వీటితో పాటు చేసిన వాగ్దానం మేరకు సబ్సిడీ గ్యాస్ 500 రూపాయల పథకం విషయంలో కేవైసీ ఆన్లైన్ తేదీని పొడిగించాలని , అందరికీ ఆన్లైన్ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్య ఉపేంద్ర బాయి , ఇనుపనూరి నాగలక్ష్మి , భుక్య మణి , విజయ , జ్యోతి , నాగమణి , జాన్సి , కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు .



## పొంగిలేటికి అభినందనలు తెలిపిన తమ్మినేని నవీన్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్య కుమారుడు తమ్మినేని నవీన్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో చోటు లభించినందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఖమ్మం జిల్లాకు మంత్రిగా ఆయన సేవలు ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ మంత్రి హెూదాలో ఖమ్మం జిల్లాకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తప్పకుండా అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.

## రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు

### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా సూర్య మేజర్ న్యూస్** ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని అన్నారు రైతుల పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్ష్మి సొసైటీ డైరెక్టర్ కోటారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు ఏడి బాబురావు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# రైతు లోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యచరణ చేపట్టాలి

-వ్యవసాయ కార్పొరేషన్లను సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
-14 వ్యవసాయ కార్పొరేషన్ల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం
-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం సూర్య బ్యూరో.**ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడోరోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు. బుధవారం సమావేశంలో వ్యయసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్, టీఎస్ ఆగ్రో, మార్క్ ఫెడ్, టీఎస్ డీసీ, టీఎస్ ఎస్ ఓసీఏ, ట్రైబ్స్, హాకా, తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్దతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్దతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్దతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు. ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్ధంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్దతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు, ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా, రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

## డిసిసిబి సీఈఓగా బాధ్యతలు చేపట్టిన అబీద్ ఉమర్ రహమాన్.

**ఖమ్మం సూర్య బ్యూరో.** జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సీఈఓ గా బుధవారం అబీద్ ఉమర్ రహమాన్ బాధ్యతలు చేపట్టారు.గతంలో సీఈఓ గా పనిచేసిన అట్లూరి వీరబాబు పదవి విరమణ పొందడంతో సీఈఓ పోస్టు ఖాళీ అయ్యింది.ఆగస్టు 2న అపెక్స్ బ్యాంకు 4 డిసిసిబి లలో సీఈఓ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో అప్లై చేసుకున్నట్లు రహమాన్ తెలిపారు.అక్టోబర్ 17 న ఖమ్మం డిసిసిబి బ్యాంకు సీఈఓ పోస్టు కు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ ఇంటర్వ్యూకి 18 మంది అటెండ్ అయ్యారు.నాబార్డ్,టీఎస్ క్యాబ్ ఎండీ, ప్రెసిడెంట్ తో ఏర్పడిన సెలెక్షన్ బోర్డ్ రహమాన్ ను ఎంపిక చేసినట్లు చెప్పారు.ఈనెల 5న అపాయింట్ చేశారని తెలిపారు.గత నాలుగేళ్ళ క్రితం 8 వస్థానం లో ఉన్న ఖమ్మం డిసిసిబి బ్యాంకు, ప్రస్తుతం 2 వస్థానంలో ఉందని...భవిష్యత్ లో డిసిసిబి ఛైర్మెన్,ఉద్యోగుల సహకారంతో ఫస్ట్ ప్లేస్ కు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు.గతంలో కమర్షియల్ సెక్టార్ లో పనిచేశానని,ఇప్పుడు సహకార రంగంలో పని చేయడం పెద్ద తేడా ఏమీ ఉండదని స్పష్టం చేశారు.తొలుత డిసిసిబి ఆఫీస్ లో ఛైర్మెన్ కూరకుల నాగభూషణం అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో ఏజండాలు, ఉద్యోగుల ప్రోత్సాహకాలపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా అబీద్ ఉమర్ రహమాన్ స్వస్థలం.హైద్రాబాద్ లో స్థిరపడ్డారు.1996 లో ఎస్ బీఐ బ్యాంకు లో ఉద్యోగం పొందారు. క్లర్క్ అండ్ క్యాషియర్ గా పని చేశారు.తర్వాత హైద్రాబాద్, వరంగల్, అసిస్టెంట్ మేనేజర్,మేనేజర్,డిఎం,ఏజిఎం,డిజిఎం హోదాలలో పని చేసిన అనుభవం ఉంది.ఈ ఏడాది జూన్ లో పదవి విరమణ పొందినట్లు తెలిపారు.బ్యాంకు రంగంలో 37 ఏళ్ల



## ఘనంగా విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** అభిమాన నటుడు విక్టరీ వెంకటేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రోటరీ నగర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమం నందు కేక్ కట్ చేసి దివ్యాంగులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా విక్టరీ వెంకటేష్ రానా బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు తాగూరి కోటి,మాచర్ల తిరుమలరావు, శ్రీను, ప్రసాద్, నారమళ్ళ వెంకన్న, విజయ, హరి ,సతీష్ ,హుస్సేన్ సురేష్, భాస్కర్, రాము, బాబు, చంటి పవన్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.



## కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి 'తెలంగాణ బిజినెస్ అవార్డ్-2023




ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ వైద్యరంగంలో ఎండోక్రినాలజీ , మధుమేహం , జనరల్ మెడిసిన్ , క్రిటికల్ కేర్ విభాగాల్లో అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అథ్యాధునిక వైద్య సేవలుకు కాను తెలంగాణ బిజినెస్ అవార్డ్స్ – 2023 లో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి 'మోస్ట్ ఇన్నోవేటివ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది . హైదరాబాద్ లో ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన అవార్డ్స్ వేడుకలో కావ్య హాస్పిటల్స్ సియిఒ డా.కావ్యచంద్ యలమూడి అవార్డు ను అందుకున్నారు .ఈ కార్యక్రమం లో కావ్య హాస్పిటల్స్ ఛైర్మన్ రవీందర్ యలమూడి , ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి పాల్గోని హర్షం వ్యక్తం చేశారు .

## కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని పరామర్శించిన మంత్రి తుమ్మల



ఖమ్మం సూర్య బ్యూరో. సోమాజిగూడ యశోదా ఆసుపత్రిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి త్రోట్ ఇన్ఫెక్షన్ తో ఆసుపత్రిలో చేరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు.ఎన్నికల సమయంలోనూ గొంతు నొప్పితో కోమటి రెడ్డి ఇబ్బంది బాధ పడ్డారు.

## నేడు కొత్త చాంబర్ లోకి మంత్రి పొంగులేటి

### – ఉదయం 9గంటలకు ముహూర్తం

**ఖమ్మం సూర్య బ్యూరో:**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్ లోకి గురువారం ప్రవేశం చేయనున్నారు. అనంతరం ఆయా శాఖల మంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ (రూమ్ నంబర్ 10, 11, 12)లో ఉదయం 9గంటలకు ఆసీనులు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు వచ్చి కలవొచ్చని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

